మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలి..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నేతలు కలిశారు. ఈమేరకు గురువారం కేటీఆర్‌ను కలిసి మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌ను పరామర్శించి, కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, ఏదుల కొండల్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్, డిసెంబర్ 14

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం ఉప్పల్ ఆర్‌టీఓ రవీందర్ , టీఎన్‌జీఓ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ముఖ్యమంత్రి సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

– రామంతాపూర్, డిసెంబర్ 14

తెలంగాణ అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

– కాప్రా, డిసెంబర్ 14

ఎమ్మెల్యే బండారికి సన్మానం

ఉప్పల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన బండారి లక్ష్మారెడ్డిని గురువారం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, సీఓ వెంకటేశ్, నవీన్, విజయ్, సంక్షేమ సంఘాల నేతలు పాల్గొన్నారు. **– మల్లాపూర్, డిసెంబర్ 14**

నేడు కార్తికేయనగర్ బ్రిడ్జి ప్రారంభం

బ్రిడ్జిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, డిసెంబర్ 14 : నాచారంలోని కార్తికేయనగర్ బ్రిడ్జి పనులను గురువారం కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజల ఇబ్బందులను గుర్తించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టామ ని పేర్కొన్నారు. వరదనీటి నియంత్రణతోపాటు, రవాణాకు ఇబ్బందు లు లేకుండా బ్రిడ్జి నిర్మాణం జరిగిందన్నారు. శుక్రవారం బ్రిడ్జి ప్రారంభానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి..

ఓల్డ్ మీర్‌పేట్‌లో విద్యుత్ అధికారులతో పర్యటిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, డిసెంబర్ 14 : విద్యుత్ సమస్యతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఓల్డ్ మీర్‌పేట్, నర్సింహానగర్ కాలనీవాసులు కార్పొ రేటర్ ప్రభుదాస్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విద్యుత్ అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటించి త్రీ ఫేజ్ సప్లైతో విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని, అదే విధంగా కొన్నిచోట్ల నూతనంగా పోల్స్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ వెంకటేశ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు భానూరి రాకేశ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం..

బొల్లారంలోని ప్రభుత్వ బాలికల స్కూల్‌లో బాల్య వివాహాలు, బ్రూణ హత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ప్రియాంక

మల్కాజిగిరి, డిసెంబర్ 14: సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ప్రియాంక అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ బొల్లారంలోని ప్రభుత్వ బాలికల స్కూల్‌లో బాల్య వివాహాలు, బ్రూణ హత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ప్రియాం క మాట్లాడుతూ ..బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని అన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరికి ఉందని అన్నారు. ఫైనాన్షియల్ లీటరసీ, సుకన్య సమృద్ధి యోజన, ప్రభుత్వ స్కీమ్స్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. బాలకార్మిక చట్టాలు, పోక్సో చట్టం వల్ల నేరస్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలని అన్నారు. అవసరమైతే సహాయం కోసం ఫోన్ నంబర్ 100, 181, 1098, 14567లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ వాసవి, సవిత, శ్రావణి పాల్గొన్నారు.

కలుషితనీరు సరఫరా కాకుండా చర్యలు

రామంతాపూర్, డిసెంబర్ 14 : నాచారం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో కలుషితనీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. గురువారం కాలనీలో మంచినీటి లైన్‌ను ఆమె పరిశీలించి మాట్లాడుతూ ..మంచి నీటిలో కలుషితనీరు వస్తుందని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కొత్తగా లైన్లు వేస్తామన్నారు. త్వరలో హనుమాన్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ లైన్ మార్చి కొత్తలైన్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలమణి, కామేశ్వరీ, మురళి, శంకర్, వినోద్, సాయి సందీప్, నవీన్, పవన్, బషీర్, వెంకటేశ్, అంజమ్మపాల్గొన్నారు.

హనుమాన్‌సాయి నగర్‌లో మంచినీటి లైన్ ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

కాప్రా, డిసెంబర్ 14: రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. గురువారం నాగార్జుననగర్ రోడ్‌నంబర్ 5లో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రోడ్డు పనుల్లో సరియైన నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్,కాలనీవాసులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

ఇద్దరు విద్యార్థులు అదృశ్యం

మల్కాజిగిరి, డిసెంబర్ 14: ఇద్దరు విద్యార్థులు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బీజేఆర్ నగర్‌కు చెందిన కాంతి శోభారాణి సోదరి రాజమణితోపాటు భర్త పోలీస్ సాయిలు ఆనారోగ్యంతో కొన్ని నెలల కిందట మరణించారు. వీరి కుమారులు పోలీస్ బన్నీ(14), పోలీస్ సాయి కుమార్(10)లు కాంతి శోభారాణి వద్ద ఉండి చదువుకుంటున్నారు. మంగళవారం సాయంత్రం ఈ ఇద్దరు కలసి ఆడుకోవడానికి బయటకు వెళ్లి.. రాత్రి అయినా ఇంటికి రాలేదు. వీరి కోసం కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం శోభారాణి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బన్నీ, సాయి కుమార్ (ఫైల్)

17 నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు

అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి హుండీ డబ్బులను లెక్కిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, డిసెంబర్ 14: శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుంచి నిర్వహిస్తున్నట్లు ఈవో వీరేశం అన్నారు. గురువారం అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపులో రూ.2,46, 000 ఆదాయం వచ్చిందని తెలిపారు. బ్రహ్మోత్సవాలను 17 నుంచి 23వరకు ఘనంగా నిర్వహిస్తామని , భక్తులకు ఇబ్బందులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజసంజయ్ గోపాల్ సెంచర్, సామాజిక సేవకులు శివరామకృష్ణ, సురేందర్ రెడ్డి, రాము, ఆలయ సిబ్బంది నరసయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ సీపీకి శుభాకాంక్షలు

రాచకొండ సీపీగా నియమితులైన సుధీర్‌బాబును గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నేత బోనగిరి సురేశ్ యాదవ్ కలిసి శ్రీశైలం బ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. సీపీని కలిసిన వారిలో వీరస్వామి యాదవ్ పాల్గొన్నారు. **– నేరేడ్‌మెట్, డిసెంబర్ 14**

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అల్వాల్ ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

మల్కాజిగిరి, డిసెంబర్ 14: అల్వాల్ ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను గురువారం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సిరిపురం ఆనంద్‌బాబు, గంగాధర్, పొద్దుటూరి రాములు, అమర శ్రీనివాస్, ఉప్పట రాంబాబు, కేవల్ శంకర్‌రావు, టీవీ సుబ్రహ్మణ్యం, పొద్దుటూరి నాగేశ్వరరావు, వీరేశం, శివరాత్రి శ్రీనివాస్, ఎర్ర అంజయ్య, వెంకటనారాయణ, తోట శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.